TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు  తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 292 | ఆదివారం జూన్ 29 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5



# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

హైదరాబాద్,జూన్28:
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు.భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి నగరానికి ఓ చరిత్ర ఉంది.. అవన్నీ పుస్తకాలుగా రావాలి: వెంకయ్య నాయుడు

హైదరాబాద్:
ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హెూటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు.

2లో..



## 'అన్నపూర్ణ పథకం' పేరు మారిస్తే.. భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తాం: కేటీఆర్

హైదరాబాద్:

## హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!



2 లో

హైదరాబాద్:
'హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు రిలీజ్ చేశారు. ఈ రోజు(శనివారం, జూన్ 28) తెలంగాణ భవన్‌లో నిరుద్యోగులతో కలిసి హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను హరీష్ రావు విడుదల చేశారు. దీనిలో భాగంగా హరీష్ రావు మాల్లాడుతూ.. ' ఉస్మానియా యూనివర్శిటీ, అశోక్ నగర్ నుంచి పెద్ద ఎత్తును నిరుద్యోగులు తెలంగాణ భవన్‌కు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయానికి పిలుపునిచ్చారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం కార్యక్రమంకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.



2లో..

## జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్:
భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్ఠానం అధ్యక్షులను ప్రకటించనుంది. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు.

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

- » అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
- » ఇచ్చిన హామిని నెరవేర్చిన ఘనత బిజెపిదే
- » నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



2 లో

నిజామాబాద్,జూన్28:
పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు.

## నా కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణం: స్వేచ్ఛ తండ్రి



హైదరాబాద్:
యాంకర్ స్వేచ్ఛ మృతిపై ఆమె తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా కూతురు స్వేచ్ఛ మరణానికి పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమని ఆరోపించారు. పూర్ణచందర్ వేధింపుల వల్లనే నా కూతురు ఆత్మహత్య చేసుకుందన్నారు. నా కూతురుని పెళ్లి చేసుకుంటానని మూడు సంవత్సరాల నుంచి పూర్ణచందర్ వెంటపడ్డాడు. కానీ నా కూతురు పెళ్లికి అంగీకరించాక ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవలు జరిగాయి. గొడవలు తారాస్థాయికి చేరడంతో ఇటీవల నా కూతురు పూర్ణచందర్?తో ఉండనని తేల్చి చెప్పింది.

మిగతాది 2లో

## రైల్వే ట్రాక్ పై కారు నడిపి హల్‌చల్.. కట్ చేస్తే మెంటల్ హాస్పిటల్‌కు.. అసలేం జరిగిందంటే..



రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి సమీపంలో రైల్వే ట్రాక్‌పై కారుతో హల్‌చల్ చేసిన యువతిని రైల్వే పోలీసులు ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. యువతి మానసిక స్థితిపై రిపోర్ట్ తీసుకోనున్నారు. 2025, జూన్ 26న నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు యువతిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి ఉస్మానియా హాస్పిటల్‌లో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చారు. ఆ తర్వాత కోర్టు అనుమతితో యువతి మానసిక స్థితిపై రిపోర్ట్ కోసం ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌కు తరలించారు. యువతి మెంటల్ స్టేటస్‌పై క్లారిటీ వచ్చాక తిరిగి రైల్వే కోర్ట్‌లో పోలీసులు ప్రవేశపెట్టనున్నారు.

మిగతాది 2లో

## ఎయిరిండియా ప్రమాదం: డీఎన్‌ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260



అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. డీఎన్‌ఏ పరీక్షల ద్వారా ఆఖరి మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్యను 260గా తేల్చారు. విమానంలోని 241 మంది సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత అంచనా వేసినప్పటికీ.. చివరకు 260గా నిర్ధరించారు.

02

# సంపాదకీయం

## నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే %-% నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడ తామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట.సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ముమ్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది.అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఞంంఓఇఓఓఓ212నననఞఊదరగొడుతున్న నాటో... ఆ భయాందో ళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది.ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళు తుందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

## హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!

మొదటిపేజీ తరువాయి

నిరుద్యోగుల ఛలో సచివాలయంకు CPM పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారు. బీఆర్ఎస్ హయంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా కేసీఆర్ చొరవ తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్ ఇది దగా క్యాలెండర్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ అమలు కావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 12 వేల ఉద్యోగాలకు మించి ఇవ్వలేదు.ఎన్నికల సమయంలో ఇందిరమ్మ నమరాలుగా మాట ఇస్తున్న అని ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారు.యూత్ డిక్లరేషన్ లో 5 అంశాల చెప్పిన ప్రియాంక గాంధీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. స్కూటీ అంటే నాకు ఇష్టమని చెప్పిన ప్రియాంక గాంధీ, మహిళ స్టూడెంట్స్ కి ఇస్తామన్న స్కూటీ ఏమైందొ సమాధానం చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామన్న చెప్పిన ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న నిరుద్యోగ భృతి అతి గతి లేదు. యూత్ డిక్లరేషన్ లో 5 హామీలు ఇచ్చిన ప్రియాంక గాంధీ, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. యూత్ డిక్లరేషన్ నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి పైన ఎందుకు మొట్టి కాయలు వెయ్యడం లేదు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి ఉద్యోగం వచ్చింది. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుంది. నిరుద్యుగులరా మీరు పోరాడుతూనే ఉండండి. మీ న్యాయ బద్ధమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ ఇస్తుంది. రేపటి తరమైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి' అని డిమాండ్ చేశారు.

## 'అన్నపూర్ణ పథకం' పేరు మారిస్తే.. భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తాం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి.. రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## నా కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణం: స్వేచ్ఛ తండ్రి

మొదటిపేజీ తరువాయి

2025, జూన్ 26 ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. ఆరోజు నేను స్వేచ్ఛతో మాట్లాడాను. పూర్ణచందర్?తో సంబంధం కొనసాగించలేనని కరాకండిగా చెప్పింది. పూర్ణ చందర్ కూడా ఉండలేనని చెప్పాడని అని తెలిపారు. పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురైంది.. ఆ డిప్రెషన్ వల్లే ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు.

కాగా, యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవహర్ నగర్?లోని తన నివాసంలో శుక్రవారం (జూన్ 27) రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ మృతిదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించారు. స్వేచ్ఛ కళ్లను ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రికి దానం చేశారు. శనివారం (జూన్ 28) సాయంత్రం పార్శిగుట్టలో స్వేచ్ఛ అంత్యక్రియలు జరగనున్నాయి. స్వేచ్ఛ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, రచయితలు, కవులు, మేధావులు సంతాపం వ్యక్తం చేశారు.

## జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది.

**ఏపీలోనూ..**

భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. జూలై 1వ తేదీన పార్టీ నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. 30వ తేదీన నామినేషన్ స్వీకరణ.. అదే రోజు సాయంత్రంలోపు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

## రైల్వే ట్రాక్ పై కారు నడిపి హల్‌చల్.. కట్ చేస్తే మెంటల్ హాస్పిటల్‌కు.. అసలేం జరిగిందంటే..

మొదటిపేజీ తరువాయి

**అసలేం జరిగిందంటే..**

గురువారం (జూన్ 26) నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్‌చల్ చేసింది. గమనించిన స్థానికులు నాగులపల్లిలో కారును అడ్డుకున్నప్పటికీ పట్టాలపై వేగంగా కారు నడుపుతూ ఆ యువతి ఎవరి మాట వినకుండా మొండికేసింది. అదే సమయంలో ఎదురుగా రైలొచ్చింది. ట్రైన్ లోకో పైలెట్ పట్టాలపై కారు వస్తుండటాన్ని గమనించి అలర్ట్ అయి ట్రైన్‌ను నిలిపివేశాడు. దీంతో.. పెద్ద ప్రమాదమే తప్పింది.

ఈ యువతి చేసిన ఈ పైత్యపు పని వల్ల పట్టాలపై మార్గమధ్యంలోనే పలు రైళ్లు ఆగిపోయాయి. రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి పలు రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి. సమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు సదరు యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఆ యువతి ఎవరు.. ఎందుకిలా చేసింది.. మద్యం మత్తులో ఉందా.. ఈ కోణాల్లో పోలీసులు ఆరా తీశారు.

## ఎయిరిండియా ప్రమాదం: డీఎన్ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260

మొదటిపేజీ తరువాయి

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న కాసేపటికే ఓ వైద్యకళాశాల వసతిగృహంపై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలో ఉన్న పలువురూ మృతి చెందారు. శరీరాలు గుర్తుపట్టరాని విధంగా మారడంతో.. అధికారులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహించారు. దాదాపు రెండు వారాల తర్వాత ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చింది.

"విమాన ప్రమాదానికి సంబంధించి ఆఖరి మృతదేహానికి డీఎన్ఏ మ్యాచింగ్ పూర్తయ్యింది. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాం" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ జోషి తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 260కి చేరినట్లు వెల్లడించారు. అందరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. గాయాలపాలైన మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

వాస్తవానికి ఈ నెల 23 నాటికే 259 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. 241 మంది విమాన ప్రయాణికుల మృతదేహాల్లో ఒకదాన్ని డీఎన్ఏ మ్యాచింగ్ కోసం పెండింగ్‌లో ఉంచారు. శుక్రవారం ఆఖరి మృతదేహం గుర్తింపును నిర్ధరించినట్లు తెలిపారు. 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడియన్ ఉన్నట్లు చెప్పారు.

"విమాన ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టరాని విధంగా మారాయి. ఎక్కువ సంఖ్యలో మృతులను గుర్తించాల్సి రావడంతో.. డీఎన్ఏ పరీక్షల ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సందర్భాల్లో మృతుల డీఎన్ఏను వారి కుటుంబ సభ్యుల నమూనాలతో సరిపోల్చేందుకు నెలల సమయం పడుతుంది. కానీ, ఈ కేసులో దాదాపు రెండు వారాల్లోనే పూర్తయ్యింది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

## ప్రతి నగరానికి ఓ చరిత్ర ఉంది.. అవన్నీ పుస్తకాలుగా రావాలి: వెంకయ్య నాయుడు

మొదటిపేజీ తరువాయి

ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు.

"మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది" అని వెంకయ్యనాయుడు అన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై దుమారం

పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడించింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్దంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది. త్వరలోనే ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చి తనపై లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించింది. ప్రతిరోజు తనను ఆశ్రమం ఆవరణలో ఉన్న బిల్డింగ్ ఐదో అంతస్థులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక దాడి కారణంగా 2013లోనే తాను గర్భవతి నయ్యానని, పాఠశాల సిబ్బందితో కలిసి కార్తీక్ మహారాజ్ తనను ఓ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించాడని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా బయటకు పంపేశారని తెలిపింది.

# వన మహోత్సవం" లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలి

**- ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఎల్.ఆర్.ఎస్ పై సమీక్ష**

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28**

వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత గడువు లోపు లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేలా సమగ్ర ప్రణాళికతో సమాయత్తం కావాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కలు సంరక్షించబడేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వన మహోత్సవం లక్ష్య సాధనకు ఆయా శాఖలు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలు, ఎల్.ఆర్.ఎస్ అనుమతుల మంజూరు అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. గత సంవత్సరం వన మహోత్సవం లో భాగంగా నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. నాటిన వాటిలో ఎన్ని మొక్కలు బ్రతికాయి, ఎన్ని చనిపోయాయి అన్నది పరిశీలించి, చనిపోయిన వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. మొక్కలు నాటిన ప్రతి చోట వివరాలతో కూడిన నేమ్ బోర్డు ఉండాలన్నారు. ప్రస్తుత సీజన్ లో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారిస్తూ, ఎస్టిమేట్ లు జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కల పంపిణీ కోసం నర్సరీలను సిద్ధం చేస్తూ, వాటిని నాటేందుకు నిర్దేశిత ప్రదేశాలలో గుంతలు తవ్వించాలని అన్నారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లలో మొక్కలు నాటే కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వాములు చేస్తూ, ప్రజాప్రతినిధులను ఆహ్వానించి అట్టహాసంగా వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నిర్ణీత గడువు లోపు నూటికి నూరు శాతం మొక్కలు నాటే లక్ష్యం పూర్తి కావాలని అన్నారు.

### ఫ్రై డే - డ్రై డే ప్రతి చోట అమలయ్యేలా చూడాలి

కాగా, సీజనల్ వ్యాధుల నియంత్రణ చర్యలలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని నివాస ప్రాంతాలు, వ్యాపార వాణిజ్య సముదాయాలలో ఫ్రై డే - డ్రై డే కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. దోమల నివారణ కోసం ప్రతి ఆవాసంలో తప్పనిసరిగా ఫాగింగ్ జరిపించాలన్నారు. మురికి నీటి గుంతలలో ఆయిల్ బాల్స్, మంచినీటి వనరులతో కూడిన వాటిలో గంబూషియా చేప పిల్లలను వదలాలని సూచించారు. డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వంటివి ప్రబలకుండా ముందస్తుగానే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎక్కడైనా పాజిటివ్ కేసులు నమోదైతే, పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మేరకు నియంత్రణ చర్యలు చేపట్టారా లేదా అన్నది సూపర్వైజరీ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కలెక్టర్ సూచించారు. రాపిడ్ రెస్పాన్స్ బృందాలు తక్షణమే స్పందించేలా చూడాలన్నారు. కాగా, ప్లాట్ల (ఇంటి స్థలాల) క్రమబద్ధీకరణ కోసం నిర్ణీత రుసుము చెల్లించిన వారికి త్వరితగతిన క్రమబద్ధీకరణ పత్రాలు అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు ఎల్.ఆర్.ఎస్ రాయితీ అమలులో ఉన్నందున, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ లబ్ధిదారులను ప్రోత్సహించాలని అన్నారు. మంజూరీలు పొందిన లబ్ధిదారులందరూ వెంటనే పనులు ప్రారంభించేలా తగిన తోడ్పాటు అందించాలని సూచించారు. వారం రోజులలో ఇళ్ల నిర్మాణాలలో స్పష్టమైన ప్రగతి కనిపించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ అధికారి నివర్తి, డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డును ఎన్నిసార్లు ప్రారంభిస్తరు

**- అమిత్ షాకు విషయం చెప్పకుండా ఎంపీ తీసుకువస్తున్నారేమో**

**- పసుపునకు మద్దతు ధర ప్రకటించాలి**

**- కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిందే మహిళలు.. ఆ పార్టీ నేతలే మహిళలను అవమానిస్తున్నరు**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28 :**

నిజామాబాద్ పసుపు బోర్డును ఇదివరకే రెండుసార్లు ప్రారంభించారని.. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇప్పుడు మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, యాకుత్ పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు శనివారం కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, పసుపు బోర్డుకు పదే పదే ప్రారంభోత్సవాలు చేయడం కాదు.. ఎన్ డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. పసుపు బోర్డుకు ఇదివరకే ప్రారంభోత్సవాలు చేసిన సంగతి ఎంపీ అర్వింద్ కేంద్ర హెూం మంత్రికి చెప్పకపోవచ్చని అన్నారు. నిజామాబాద్ లోనే పసుపునకు క్వింటాల్ కు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించి వెళ్లాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించలేదు కాబట్టే మొన్నటి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. నిజామాబాద్ జిల్లా రైతులు సంతోష పడేలా అమిత్ షా మద్దతు ధరపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటోన్న సమస్యలను తెలంగాణ జాగృతి నుంచి లేవనెత్తుతుంటే కాంగ్రెస్ పార్టీ ఉలిక్కి పడుతోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, మహిళలు, అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే మహిళలను తక్కువ చేసి కాంగ్రెస్ నాయకులు వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ బతికి బట్టకట్టింది అంటే అది మహిళల వల్లనే అన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇందిరా గాంధీ, సోనియా గాంధీలే నిలబెట్టారని తెలిపారు. మహిళల గురించి జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలే కాంగ్రెస్ పార్టీ విధానమా అని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను ప్రశ్నించారు. మహిళలను తక్కువ చేసి మాట్లాడుతున్న జగ్గారెడ్డిని ఆయన భార్య, కూతురే సరి దిద్దాలన్నారు. బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగ్ లో ఉందని.. ఆ బిల్లును పాస్ చేస్తారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### యువత రాజకీయాల్లోకి రావాలి

యువత రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. జయశంకర్ సార్, కేసీఆర్ ఆలోచనల్లోంచి తెలంగాణ జాగృతి ఆవిర్భవించిందని అన్నారు. విద్యార్థులు, యువతకు ఎలాంటి సమస్యలున్నా వారి తరపున తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడటం మినహా ప్రజల కోసం చేసిందేమి లేదన్నారు. జై తెలంగాణ అనని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా రోషన్, అజయ్ నాయక్, పంకజ్ షిండే, వికాస్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు తెలంగాణ జాగృతిలో చేరారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ జాగృతితో కలిసి పని చేస్తాం : సీపీఐ ఎంపీ సందోష్

తెలంగాణ జాగృతితో సీపీఐ సాంస్కృతిక విభాగం యువ కళావాహిని కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని కేరళకు చెందిన ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సందోష్ కుమార్ తెలిపారు. శనివారం బంజారాహిల్స్ లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెతో సందోష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వివిధ దేశాల్లో యువ కళావాహిని జాగృతి కలిసి పని చేస్తాయన్నారు. తన నివాసానికి వచ్చిన సందోష్ ను ఎమ్మెల్సీ కవిత ఘనంగా సత్కరించారు.

### వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

గ్రామ రెవెన్యూ సేవకుల (వీఆర్ఏ) వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. వీఆర్ఏ జేఏసీ నాయకులు శనివారం ఎమ్మెల్సీ కవితను కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, రాష్ట్రంలో 20,555 మంది వీఆర్ఏలు ఉండగా కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 16,758 మందికి వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 61 ఏళ్ల వయసు పైబడిన 3,797 మంది వీఆర్ఏల వారసులకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.

# అమిత్ షా రాక సందర్భంగా భారీ బందోబస్తు

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28**

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. కేంద్ర బలగాల సమన్వయంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్, స్నైపర్ టీమ్స్, లతో భారీ బందోబస్తు ఏర్పాటు పటిష్టమైన నిఘా వ్యవస్థ, బైనాక్యూలర్ తో అణుక్షణం పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకుంటు రాష్ట్రంలోని ప్రత్యేక బలగాలయిన 2 ఆక్టోపస్ టీమ్ లు, గ్రేహౌండ్స్ టీమ్లు, స్నైపర్ టీమ్స్ లతో పాటు, నిజామాబాద్ జిల్లాలోని స్పెషల్ పార్టీలు టీమ్స్, బి.డి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ లతో బస్టాండ్స్, రైల్వే స్టేషన్స్ కల్వర్టులు రోడ్లు మొదలగు ప్రదేశాలలో చెక్ చేసి ఏరియా డామినేషన్ చేసినట్లు పేర్కొన్నారు. గత వారం రోజుల నుండి అన్ని హెూటల్స్, రెస్టారెంటులు, రిసార్ట్లను తనిఖీలు నిర్వహించి, ముఖ్యఅతిది పర్యటించే ప్రాతంలోని అన్ని చోట్ల ఇండ్లను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేస్తు, 10 కి.మీ వరకు పూర్తిగా పోలీసులుతమ ఆధీనంలోనికి తీసుకున్నామని తెలిపారు. అన్ని రకాల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. చుట్టు ప్రక్కల ప్రతీ ఇంట్లో ఎవ్వరిని కొత్తవారిని రానివ్వవద్దని సూచించినట్లు పేర్కొన్నారు. అనుమానస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనపడితే వెంటనే డయల్ 100 లేదా మీ స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ నేపథ్యంలో అదిలాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, నిర్మల్, మెదక్,సిద్దిపేట్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల నుండి పోలీస్ సిబ్బంది, టి.ఎస్.ఎస్.పి బెటాలియన్ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణ కోసం దాదాపు 1300 మందితో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలలో పిడి ఎస్ యూ విద్యార్థి సంఘం సర్వే



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28 :**

ప్రభుత్వ విద్య సంస్థలలో పిడి ఎస్ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిడి ఎస్ యూ మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిరికొండ మండల అధ్యక్షులు మారుపాక రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో రాష్ట్ర కమిటీ పిలుపులో బాగంగా క్షేత్ర స్థాయిలో విద్యార్థుల సమస్యలు తెలుసుకో వడానికి సర్వేలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల స్తితి గతులు తెలుసుకోవడానికి సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని , పెరిగిన విద్యారుల సంఖ్యకు అనుగుణంగా క్లాస్ రూమ్స్ నిర్మించాలని , నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు రితీష్ గౌడ్,నవీన్,విశ్వతేష్, తదితరులు

## రైలుకు ఎదురుగా వెళ్లి యువకుని ఆత్మహత్య

**- రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28 :**

రైల్వే స్టేషన్ సమీపంలో జాదవ్ శివతేజ(19) అనే యువకుడు శనివారం రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి తెలిపారు. నగరంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన శివతేజ జీవితంపై విరక్తి చెంది రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన ఇంద్రసేన యూత్ సభ్యుడు



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 28 :**

పట్టణంలోని ప్రయివేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘుని సంప్రదించగా ఇంద్రసేన యూత్ సభ్యుడు, సామాజిక సేవకుడు అరిసే రాజ మురళికి సమాచారం తెలుపగా మురళి వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అరిసే రాజ మురళి గారు తను ఇంతవరకు రక్తం ఇవ్వలేదని, ఎవరికైనా అవసరం అయితే చెప్పమని 2 రోజుల క్రితం ఫోన్ చేసి చెప్పాడు. ఈరోజు ఫోన్ చేసిన వెంటనే బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన అరిసే రాజ మురళిని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ఇంద్రసేన యూత్ అధ్యక్షుడు సోమిడి రఘు పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ఎస్సీ ఎస్టీ శాఖ మాత్యులు లక్ష్మణ్ సన్మానం



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 28 :**

కోరుట్ల నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా మంత్రి హెూదాలో వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని టిపిసిసి నాయకులు మాజీ సర్పంచ్ కొమి రెడ్డి లింగారెడ్డి కోరుట్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో గంగోని బాలయ్య ఎర్ర పూర్ లావుడియా మధు నారాయణ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన

**- ఎస్పీ రోహిత్ రాజ్**




**పినపాక (మన వెలుగు) జూన్ 28 :**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అశ్వాపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు ఈ నేపథ్యంలో అక్కడి పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటిక ప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవా లని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,సీఐ అశోక్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ఇందూర్ కేంద్రబిందువు కాబోతుంది

**- ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 28 :**
పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పసుపు రైతుల దశబ్దల చిరకాల కోరిక పసుపుబోర్డును పట్టువదలని విక్రమార్కుడిల ఎంపీ ధర్మపురి అరవిందు సాధించడం జరిగిందన్నారు.ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు తెస్తా అని బాండ్ రాసిస్తే ప్రతిపక్షాలు అవహేళన చేసాయని కానీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడమే కాకుండా ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేసిన ఘనత మన ఎంపీ దక్కుతుంది అన్నారు.పసుపు బోర్డు కేంద్రం ప్రకటించడం ఈ జిల్లా రైతు బిడ్డను చైర్మన్ చేయడం ఓర్వలేని ప్రతిపక్షాలు విషం చిమ్ముతూనే ఉన్నాయని అన్నారు.ఇందూర్ కేంద్రంగా ఏర్పాటు చేసే పసుపు బోర్డు కార్యాలయం కారణంగా ఇందూర్ వ్యవసాయ రంగానికి కేంద్ర బిందువుగా మారుతుందని అన్నారు.
పసుపు బోర్డు ప్రకటించాక కార్యాలయం లేదని ప్రతిపక్షాలు అవహేళన చేసాయని ప్రతిపక్షాల కళ్ళు చేదిరిపోయేల కేంద్ర హెూంశాఖ మంత్రివర్యులు, రాజకీయ చాణిక్యులు పసుపుబోర్డ్ ఇందూర్ కి రావడంలో కీలక పాత్ర పోషించిన అమిత్ షా చేతుల మీదుగా ఈ నెల 29 ఆదివారం రోజు మన ఇందూర్ జిల్లా కేంద్రంలో పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయడటం జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో రైతు మహా సమ్మేళన కార్యక్రమం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఇందూర్ జిల్లా ప్రజలందరు ముఖ్యంగా రైతు సంక్షేమన్ని కోరుకునే ప్రతి ఒక్కరు సభలో పెద్దఎత్తున పాల్గొన్ని విజయవంతం చేయగలరని కోరారు.

# నిషేధిత మత్తు పదార్థాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

స్థానిక హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజున ప్రిన్సిపాల్ శ్రీ.వి.ఆంజనేయరావు ముఖ్య అతిథిగా శ్రీ.పి.బి కిరణ్ కుమార్ సీనియర్ సివిల్ జడ్జి హుజురాబాద్ ని,అతిథులుగా శ్రీ. వై.అరుణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ.వై.రమేష్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ను ఆహ్వానించి,విద్యార్థిని విద్యార్థులకు నిషేధిత మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పి. బి.కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్థుల వయస్సు అన్నింటికి ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు,యువత మీరు ఎంతో భవిష్యత్ ఉన్నవారు కావున మంచి విద్యను అభ్యసించి మీ తల్లి తండ్రులకు ,దేశానికి ఉపయోగపడాలని సూచించారు. వై.అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ద్విచక్రవాహనాలు నడుపరాదు, అతివేగంతో ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురికావద్దు, ప్రతీ ఒక్కరూ కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ,తోటి వారికి సహాయపడుతూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వి.ఆంజనేయరావు మాట్లాడుతూ చిన్న వయస్సులో ఉన్న మీకు ఎంతో భవిష్యత్ ఉంది కావున,క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి,దురలవాట్లకు దూరంగా ఉండి మీ తల్లిదండ్రులకు,కళాశాలకు మంచి పేరు తేవాలని భవిష్యత్ ఉన్నత చదువుల గురించి ఆలోచనాత్మక సందేశాన్ని విద్యార్థులకు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు తులసీ దాసు, విజేందర్ రెడ్డి,బండి. రాజశేఖర్, ప్రసాద్, సుహాసిని మేడం, విద్యార్థిని విద్యార్థులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఇన్చార్జి మంత్రిగా సీతక్కను కొనసాగించాలి

**● కాంగ్రెస్ పార్టీ నాయకులు గేడం శ్రీధర్**




ఆదిలాబాద్ అంటేనే ఆదివాసుల జిల్లా గా పేరుపొందిన ఆదిలాబాద్ జిల్లాకి ఆది వాసి మంత్రి సీతక్క ను యధావిధిగా ఇంచార్జిగా కొనసాగిస్తూ గిరిజన శాఖ అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గేడం శ్రీధర్ అన్నారు. ఆయన ఆదివారం ఈ సందర్భంగా మా ట్లాడుతూ మంత్రి సీతక్క ఏడాదిన్నర కాలంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా కొనసాగుతూ జిల్లాపై పూర్తి అవగాహన పెంచుతుందని ఆదిలాబాద్ జిల్లాలో అధిక శాతం గిరిజనులు ఉండటం వల్ల గిరిజన మంత్రి ఉంటే బాగుంటుందని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఏడాదిన్నర కాలంలో చేసి నపనితీరుతో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పై సంపూర్ణమేన అవగాహన కలిగి ఉందని ఆమె జిల్లా ఇంచార్జి మంత్రిగా చేస్తే వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని గిరిజనులకు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గిరిజనుల సమస్యలపై మంత్రి సీతక్కకు పూర్తిగా అవగాహన ఉందని ఆమె ఉండటంవల్ల ఆదివాసి గిరిజనులకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొ న్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్క ఉంటే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, గిరిజనులతో పాటు గిరిజనేతరులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఏడాదిన్న రపైగా జిల్లా మంత్రిగా పనిచేసిన అనుభవం కలిగిన అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ను వేరే జిల్లా ఇన్చార్జిగా ప్రకటించడం సబబు కాదని ఇక్కడున్న గిరిజనుల పైన గిరిజనేతరుల సమస్యల పైన పూర్తి అవగాహనతో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్ళుతున్న తరుణంలో ఆమెకు వేరే జిల్లాకేటాయించడం ఈ జిల్లా ఆదివాసి, గిరిజనులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరాలోచించి ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రిగా సీతక్కను కొన సాగించేలా తిరిగి బాధ్యత ల అప్పగించాలని ప్రభుత్వానికి ఆయన కోరారు.

# జిల్లా కోర్టుకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు ఘనంగా స్వాగతం




కుషాయిగూడ లోని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కోర్టులో బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు శనివారం రోజున బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.తొలుత మల్కాజ్ గిరి కోర్టు నుంచి మిర్యాలగూడకు బదిలీ అయిన మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్ ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అదే విధంగా కూకట్ పల్లి కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి తిరుపతి,కరీంనగర్ కోర్టు నుంచి బదిలీపై వచ్చిన మూడవ అదనపు జూనియర్ జడ్జి శ్రీమతి సరళ రేఖలకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా న్యాయస్థానం బార్ అసోసియేషన్ తరపున సభ ఏర్పాటు చేసి వారిని ఘనంగా సన్మానించినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేవూరి అమరేందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ ఎన్.శ్రీదేవి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీందర్, అసోసియేషన్ సెక్రటరీ బాపిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాధవి, ధనలక్ష్మి, రేణుక, వెంకటేష్, మురళి, శివకుమార్, రాధ ప్రసన్న, దినేష్, సౌరేష్, సాయి సందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్ లోని ఆలయాల అభివృద్ధి కొరకు కృషి

**● కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్**



చర్లపల్లి డివిజన్‌లో దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు.మంత్రి సానుకూలంగా స్పందిస్తూ,అభివృద్ధి పనులను అతి త్వరలో మంజూరు చేయిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.విన్నప అంశాలు కుషాయిగూడలో వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న అర ఎకరం స్థలంలో కళ్యాణ మండపం మరియు దేవాదాయ సంబందించిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి.మరియు ఆలయం పరిసరాల అభివృద్ధికి చేపట్టాలి.పెద్ద చర్లపల్లిలో రామాలయం కోసం షెడ్ నిర్మాణం మరియు పరిసరాల అభివృద్ధి చేపట్టాలి.చిన్న చర్లపల్లి మహంకాళి అమ్మవారి ఆలయం పరిసరాల అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించాలి.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి అత్యుత్తమంగా జరుగుతోందని,ప్రజల భక్తి,విశ్వాసానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




మున్సిపాలిటీ అవుషాపూర్ గ్రామానికి చెందిన పడిగం బిక్షపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.60,000/- వేల రూపాయల చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కావడి మాధవరెడ్డి,కందకట్ల సందీప్ రెడ్డి,మేడబోయిన జంగయ్య,డొంకని శంకర్ గౌడ్,కొట్టి సుధాకర్ రెడ్డి,ముద్దం మల్లేష్ యాదవ్,ఎలుసాని చిన్న యాదవ్,నర్సింహా నాయక్ లు లబ్ధిదారుడికి అందజేశారు.

# దేశానికి పీవీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయం

**● ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :**



ఉట్నూర్ : దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహానేత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీవీ నరసింహారావు 104 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.అనాడు దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి,ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత పీవీ నరసింహారావు గారిదని అన్నారు. తీవ్ర వాదాన్ని అణిచివేసేందుకు ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.వారు దేశానికి, రాష్ట్రానికి అందించిన సేవలు మరువలేనివి అని అన్నారు.ప్రతి ఒక్కరు ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# సౌమ్య మిశ్రా ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ సంబంధించిన కాలనీలకి చెందిన రెడ్డి కాలనీ,భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎం.ఎం.ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక వర్షకాలం నుండి నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన జైళ్ల డైరెక్టర్ జనరల్‌గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్త ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్య మిశ్రా కి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్,రెడ్డి కాలనీ ప్రెసిడెంట్ భూమి రెడ్డి,ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి,జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి,వెలుమ రెడ్డి,అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వడ్ల బోనస్ కింటల్ 500 లెక్క రైతుల అకౌంట్లో వెంటనే జమ చేయాలి

**● బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్**



వెల్దండ మండల బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ యువ నాయకులు పిల్లి శ్రీను ముదిరాజ్ మాట్లాడుతూ వెల్దండ మండలం అన్ని గ్రామాల్లో రైతులకు వడ్ల బోనస్ ఇంతవరకు పడలేదు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర అవుతుంది రైతుల గోస ఈ ప్రభుత్వానికి అర్థం కావడం లేదు కాంగ్రెస్ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకుల్లారా రైతులను పట్టించుకోండి రైతుల దగ్గర నుండి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేసింది కానీ ఇంతవరకు కింటలకు 500 చొప్పున ప్రతి రైతుకు ఇస్తామని హామీ ఇచ్చారు ఇప్పటికీ రెండు నెలలు అవుతుంది వడ్ల బోనస్ రైతుల అకౌంట్లో జమ కాలేదు రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు వెంటనే వడ్ల బోనస్ విడుదల చేయాలి లేనిపక్షంలో రైతులతో కలిసి మార్కెట్ యార్డ్ సింగిల్ విండో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్తామని ఈ సందర్భంగా అన్నారు

# సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులు లంచం తీసుకుంటూ అవినీతిశాఖ (ఏసీబీ) అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. బాధితుని ఫిర్యాదుపై శుక్రవారం ఏసీబీ అధికారులు మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈక్రమంలో, పని పూర్తి చేయడానికి రూ.5,000 లంచం తీసుకుంటున్న అసిస్టెంట్ ఇంజినీర్ వినోద్, బిల్ కలెక్టర్ విజయ్‌లను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే ఇద్దరినీ అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు.ప్రస్తుతం కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# తమ్ముడు చిత్రానికి ఎ సర్టిఫికెట్

టాలీవుడ్ నటుడు నితిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తమ్ముడు వకీల్ సాబ్ ఫేమ్ వేణు శ్రీరామ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కన్నడ నటి సప్తమి గౌడ కథానాయికగా నటిస్తుంది. ఈ చిత్రాన్ని జూలై 4న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు మేకర్స్. ఇప్పటికే ట్రైలర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు ఏ సర్టిఫికెట్‌ను అందించింది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. ఈ సినిమాలో లయ, స్వశిక, వర్ష బొల్లమ్మ, సౌరభ్ సచ్‌దేవా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శ్రీ వెంకటేశ్వర బ్యానర్‌పై దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందించారు.

# హరిహరవీరమల్లు ఆలస్యం..అభిమానుల్లో అసహనం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, నిధి అగర్వాల్ హీరోయిన్‌గా, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ చిత్రం పై అభిమానులు ఏ స్థాయిలో ఆశలు పెట్టుకున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కానీ ఆ అంచనాలకు మేకర్స్ అనుగుణంగా స్పందించకపోవడంపై అభిమానుల్లో అసంతృప్తి పెరిగిపోతోంది. ఇప్పటికే చాలా కాలం క్రితమే షూటింగ్ పూర్తి అయినప్పటికీ, చిత్ర బృందం నుంచి సరైన అప్డేట్స్ లేకపోవడం అభిమానులకు తీవ్ర నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా, ఈ వారం ట్రైలర్‌కు సంబంధించి అప్డేట్ వస్తుందని ప్రకటించినప్పటికీ, అది ఇప్పటివరకు విడుదల కాలేదు. వారం ముగియబోతున్నా కూడా కనీసం ఒక టీజర్, పోస్టర్, గ్లింప్స్ లాంటి ఏదైనా చిన్న హింట్ ఇవ్వకుండా, పూర్తిగా నిశ్శబ్దంగా ఉండిపోవడం వలన ఫ్యాన్స్ నిరాశకు లోనవుతు న్నారు. దీంతో చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా కూడా ప్రమోషన్ పరంగా ఏమీ చేయకపోవడాన్ని అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సినిమా రిలీజ్‌ను మళ్లీ మళ్లీ వాయిదా వేయడమే కాదు, ఇప్పుడు ట్రైలర్ అప్డేట్స్ విషయంలో కూడా అజాగ్రత్తగా వ్యవహరించడం అభిమానులకు నిజమైన 'వర్స్ ఎక్స్‌పీరియన్స్'గా మారుతోంది. ఇప్పటికే సినిమా ఎన్నోసారి వాయిదా పడింది. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేసినప్పటికీ సినిమా విడుదలపై ఇప్పటికీ స్పష్టత లేకపోవడం, దానికి తోడు తాజా ట్రైలర్ అప్డేట్ విషయంలోనూ స్పష్టత లేకుండా మేకర్స్ వ్యవహరించడం వల్ల ఫ్యాన్స్ ఆగ్రహంగా ఉన్నారు. మొత్తంగా చూస్తే, 'హరిహర వీరమల్లు'పై ఉన్న హైప్‌ను సద్వినియోగం చేసుకోవడంలో చిత్రబృందం పూర్తిగా విఫలమైందని చెప్పాలి. ఎంత భారీ బ్జడెట్, స్టార్ కాస్ట్ ఉన్నా.. ఇలా అప్డేట్‌లు లేకుండా డిజప్పాయింట్ చేయడం అభిమానులకు నిజంగా బాధ కలిగించే విషయం.

## 'చనిపోయే వరకూ 'కాంటా లగా' గర్ల్‌గానే గుర్తుండాలి..

# షఫాలీ గురించి కొన్ని విశేషాలు



'కాంటా లగా' మ్యూజికల్ ఆల్బమ్‌తో సినీ పరిశ్రమలో ఫేమ్ సొంతం చేసుకున్నారు నటి షఫాలీ జరివాలా (42) 2002లో విడుదలైన ఈ పాట దేశవ్యాప్తంగా యువతకు ఆమెను చేరువ చేసింది. ఈ పాట ఆమెకు ఎంతలా గుర్తింపు తెచ్చిందంటే.. చనిపోయే వరకూ తాను 'కాంటా లగా' గర్ల్‌గానే ప్రేక్షకులకు గుర్తుండాలని కోరుకున్నారు. శుక్రవారం ఆమె ఆకస్మిక మరణంతో చిత్రపరిశ్రమలో విషాదం నెలకొంది. ఆమెకు సంబంధించిన పలు విషయాలను సినీ అభిమానులు నెమరు వేసుకుంటున్నారు.

**వేధింపులు తట్టుకోలేక.. విడిపోయి:**

1982లో జన్మించిన షఫాలీ జరివాలా పలు మ్యూజికల్ ఆల్బమ్స్, రియాల్టీ షోలతో గుర్తింపు తెచ్చుకున్నారు. 'కాంటా లగా' ఆమెకు పేరు తెచ్చిపెట్టింది. మ్యూజికల్ ఆల్బమ్స్ కోసం వర్క్ చేస్తున్నప్పుడే ఆమెకు గాయకుడు, సంగీత దర్శకుడు హర్మీత్ సింగ్‌తో పరిచయం ఏర్పడింది. 2004లో వీరి వివాహం జరిగింది. అనుకోని కారణాల వల్ల 2009లో విడిపోయారు. ఆ సమయంలో ఆమె పలు ఆరోపణలు చేశారు. మానసిక వేధింపులతో సతమతమయ్యానని చెప్పారు. "ఇష్టమైన వారి నుంచి సరైన గుర్తింపు దక్కకపోతే ఎంతో బాధగా అనిపిస్తుంది. వేధింపులనేవి కేవలం శారీరకంగానే కాదు మానసికంగానూ ఉంటాయి. మానసిక వేధింపులతో జీవితాన్ని సంతోషంగా గడపలేం. ఆర్థికంగా స్వతంత్రురాలిని కావడం, కుటుంబసభ్యులు అండగా నిలవడంతోనే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డా" అని గతంలో షఫాలీ చెప్పారు.

**'కాంటా లగా' ఫేమ్ షఫాలీ మృతిపై అనుమానాలు.. పోలీసులు ఏం చెప్పారంటే..?**

**డిన్నర్ పార్టీలో కలిసి..:**

విడాకుల తర్వాత ఆమె తిరిగి కెరీర్‌పై పూర్తి దృష్టి పెట్టారు. అలాంటి సమయంలోనే ఓ డిన్నర్ పార్టీలో నటుడు పరాగ్ త్యాగితో పరిచయం ఏర్పడింది. వీరిద్దరూ కొంతకాలం పాటు స్నేహితులుగా ఉన్నారు. 2014లో వివాహం చేసుకున్నారు. పరాగ్ తన ఇష్టాయిష్టాలకు గౌరవం ఇస్తుంటాడని ఆమె గతంలో చెప్పారు. ఒకర్నొకరు అర్థం చేసుకున్నామని అందుకే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టామని అప్పట్లో తెలిపారు.

**ఆ కారణంతోనే సినిమాలకు దూరం..:**

'కాంటా లగా'తో గుర్తింపు వచ్చినప్పటికీ ఆమె కేవలం రెండు సినిమాల్లో మాత్రమే భాగమయ్యారు. 2004లో విడుదలైన 'ముజ్సే షాది కరోగి', 2011లో వచ్చిన 'హుడుగారు'లో నటించారు. ఆ రెండు చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేశారు. కెరీర్‌పై ఎక్కువగా ఫోకస్ పెట్టకపోవడంపై కొంతకాలం క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. చదువుకునే సమయం నుంచి తాను మూర్ఛ వ్యాధితో ఇబ్బందిపడినట్లు చెప్పారు. "ఈ సమస్య నాకు ఎప్పుడు మొదలైందో పూర్తిగా తెలియదు. 15 ఏళ్ల వయసు ఉన్నప్పుడు దీనిని గుర్తించా. ఏమాత్రం ఒత్తిడికి లోనైనా స్పృహ కోల్పోయేదాన్ని. తరగతి గదుల్లో.. రోడ్లపై కళ్లు తిరిగి పడిపోయిన రోజులు ఉన్నాయి" అని అన్నారు. 'హుడుగారు'లో కన్నడ నటుడు పునీత్ రాజ్‌కుమార్‌తో కలిసి ఆమె డ్యాన్స్ చేశారు.

**ఆ గుర్తింపుతోనే కన్నుమూయాలి..:**

'కాంటా లగా' తర్వాత ఆమెను సినీ ప్రియులు 'కాంటా లగా' గర్ల్‌గా గుర్తు పెట్టుకున్నారు. సినీ ప్రియులు అలా పిలుస్తుంటే తనకెంతో సంతోషంగా అనిపిస్తుంటుందని గతంలో ఆమె చెప్పారు. "అభిమానులు నన్ను 'కాంటా లగా' గర్ల్ అని పిలుస్తుంటారు. వాళ్లు అలా పిలుస్తున్నందుకు ఏమాత్రం ఇబ్బందిపడటం లేదు. వాస్తవానికి ఈ ప్రపంచం మొత్తంలో ఆ పేరుతో ఉన్నది నేను ఒక్కదానినే. అందుకు ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే నా చివరి రోజు వరకూ ప్రేక్షకులు నన్ను ఆ పేరుతోనే గుర్తు పెట్టుకోవాలనుకుంటున్నా" అని అభిలషించారు.

**జీవించడం ప్రారంభించాల్సిన సమయం..:**

సోషల్‌మీడియాలో ఎంతో యాక్టివ్‌గా ఉండేవారు షఫాలీ. ఫొటోషూట్స్‌తోపాటు వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఎన్నో విషయాలను ఇన్‌స్టా వేదికగా నెటిజన్లతో పంచుకునేవారు. శుక్రవారం ఆమె మరణవార్తతో సినీ ప్రియులు, అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల ఆమె షేర్ చేసిన ఓ వీడియో సందేశం ఇప్పుడు వైరల్ అయింది. ఓ డ్యాన్స్ షో కోసం ఆమె రెడీ అవుతూ కనిపించారు. 'జీవించడం ప్రారంభించాల్సిన సమయం ఇది' అని అందులో రాసుకొచ్చారు. ఇష్టమైన పనులు చేస్తే సంతోషంగా జీవించవచ్చనే అర్థం వచ్చేలా అందులో రాసి ఉంది.



# డిమాండ్ పెంచేసిన శ్రీలీల

పెళ్లి సందడిసినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన శ్రీలీల ఆ తర్వాత మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరం పడలేదు. ఎందుకంటే ఆమెకు వరుస సినీ అవకాశాలు అలా వచ్చి పడ్డాయి. నిజానికి ఆమెకు ఎన్ని హిట్ సినిమాలు ఉన్నాయో అన్ని ఎ÷-లాప్ సినిమాలు కూడా ఉన్నాయి. కానీ ఆమె డిమాండ్ మాత్రం తగ్గడం లేదు, సరికదా ఎప్పటికప్పుడు పెరుగుతోంది. ఇప్పటికే ఆమె రెమ్యూనరేషన్ చాలాసార్లు పెంచింది. తాజాగా బాలీవుడ్ ఆఫర్లు వస్తున్నందున ఆమె ఇప్పుడు మరోసారి రెమ్యూనరేషన్ పెంచినట్లు తెలుస్తోంది. తాజా సమాచారం మేరకు శ్రీలీల ఏకంగా ఏడు కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమా హీరోయిన్‌కి రెమ్యూనరేషన్ అంటే చాలా పెద్ద అమౌంట్ అని చెప్పాలి.అయితే బాలీవుడ్ నిర్మాతలు శ్రీలీలకు ఆ మొత్తం ఇవ్వడానికి ఏమాత్రం వెనకాడడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆమె రెమ్యూనరేషన్ భారీగా పెంచింది. అయితే ఆమెకు 7 కోట్లు ఇవ్వడానికి తెలుగు నిర్మాతలు ప్రస్తుతానికి సిద్ధంగా లేరు. అందుతున్న సమాచారం మేరకు ఆమె ఇప్పటివరకు రెండున్నర కోట్లు ఒక్కో తెలుగు సినిమాకి తీసుకునేది. పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ కోసం మూడు కోట్లు తీసుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో అవకాశాలు రావడం మొదలుపెట్టాయి కదా అని, డబ్బులు డిమాండ్ చేసి ఏకంగా ఏడు కోట్లు అడుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవిధంగా అఖిల్ అక్కినేని లెనిన్ సినిమా నుంచి బయటకు వెళ్లిపోవడానికి కూడా ప్రధాన కారణం ఇదే అని అంటున్నారు.



# అలా చేయలేకపోతే నన్ను కామెంట్ చేయొద్దు: సమంత

ఫిట్‌నెస్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటిస్తుంటారు నటి సమంత. ఇటీవల ఆమె లుక్స్‌పై పలువురు కామెంట్స్ చేస్తున్న విషయం తెలిసిందే. ఆమె చిక్కిపోయారని, అనారోగ్యంగా కనిపిస్తున్నారని పలువురు మాట్లాడుకున్నారు. దీనిపై సమంత తాజాగా స్పందించారు. సోషల్‌మీడియా వేదికగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. నెటిజన్లకు ఒక సవాలు విసిరారు. ఆ సవాలు పూర్తి చేయని పక్షంలో తనని ఆవిధంగా కామెంట్ చేయొద్దన్నారు.సమంత తాజాగా ఇన్‌స్టా స్టోరీస్‌లో ఒక వీడియో షేర్ చేశారు. ఇందులో ఆమె జిమ్‌లో పుల్ అప్స్ చేస్తూ కనిపించారు. "డీల్ కుదుర్చుకుందాం. ఇందులో చూపించిన విధంగా మీరు కనీసం మూడు పుల్ అప్స్ చేసేవరకూ 'సన్నబడ్డావు', 'ఆరోగ్యం బాలేదా?' లేదా ఏ ఇతర చెత్త కామెంట్స్ నాపై చేయొద్దు. పుల్ అప్స్ మీరు చేయలేకపోతే ఇకపై ఆ విధంగా మాట్లాడకండి" అని సమంత రాసుకొచ్చారు.'చనిపోయే వరకూ 'కాంటా లగా' గర్ల్‌గానే గుర్తుండాలి..': షఫాలీ గురించి కొన్ని విశేషాలు సమంత ప్రస్తుతం నటిగానే కాకుండా నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆమె నిర్మించిన 'శుభం' విడుదలై ప్రేక్షకులను అలరించింది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'రక్త్ బ్రహ్మాండ్' చిత్రీకరణ దశలో ఉంది. దర్శకద్వయం రాజ్, డీకే దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. గురువారం సాయంత్రం సమంత ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రెండీ లుక్‌లో కార్యక్రమానికి హాజరైన ఆమె నటి శ్రీలీలతో కలిసి ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటోలపై పలువురు స్పందిస్తూ.. ఆమె బాగా సన్నబడ్డారన్నారు.ఆరోగ్యపరంగా ఆమె కొంతకాలం క్రితం మయోసైటిస్ బారిన పడిన విషయం తెలిసిందే. తాను మయోసైటిస్‌తో ఇబ్బందిపడుతున్నట్లు 2022లోనే తెలిసిందని